# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 305 | వరంగల్ | శుక్రవారం, 11 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




## రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎల్పీ సమావేశం

హైదరాబాద్, పాలకుర్తి వాణి : తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (CLP) సమావేశంలో పాలకుర్తి శాసన సభ్యురాలుమామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్సీలు, సహచర కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, రానున్న అసెంబ్లీ సమావేశాల వ్యూహాలు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.




**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




## ఐలమ్మకు ఘన నివాళి



జనగామ కలెక్టరేట్‌లో ఐలమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తదితరులు



పాలకుర్తిలో ఐలమ్మ వర్ధంతి సభలో నివాళులర్పించిన సీపీఐఎంఎల్ శ్రేణులు



పాలకుర్తిలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దవంగర మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

# యోగ పోటీల్లో గూడూరు వాసులకు బహుమతులు

**హనుమకొండ పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు వాసి కంచర్ల ఆంజనేయులు, అతని తనయుడు సత్య హృషీకేష్‌లకు యోగ పోటీలలో జిల్లా స్థాయి బహుమతులు వరించాయి. హన్మకొండ జిల్లా స్థాయి యోగ అసోసియేషన్ నిర్వహించిన యోగ పోటీల్లో బంగారు పథకం, 810 వయసు క్యాటగిరిలో సత్య హృషీకేష్ 3వ బహుమతి గెలుచుకొని ఇద్దరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పర్యవేక్షకులు బొలిశెట్టి కమలాకర్ గారు హనుమకొండ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు బాల్నే శ్రీధర్ & కమలా కిషన్ గారు పాల్గొని బహుమతులను అందించారు.






# పశుసంవర్ధక శాఖ లక్ష్యాలు పూర్తి చేయాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**జనగామ, పాలకుర్తి వాణి:** గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్ (NDLM), భారత్ పశుధన్ పోర్టల్, SASCI 2026-27 పనితీరు, FMD వ్యాక్సినేషన్, కృత్రిమ గర్భధారణ (AI), కాన్సెప్షన్ రేట్, VBG RAM G తదితర కార్యక్రమాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత్ పశుధన్ పోర్టల్‌లో పశుపాలకులు, పశువులు, పశుసంవర్ధక సంస్థలకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆధార్, మొబైల్ నంబర్ వివరాల నవీకరణను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేసి, వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి మురళీధర్ రావు, జనగామ, ఘన్‌పూర్ (స్టేషన్) మున్సిపల్ కమిషనర్లు రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, పశుసంవర్ధక శాఖ ఏడీలు, వెటర్నరీ సర్జన్లు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ ఎడవెల్లి దయాకర్‌కు నివాళులర్పించిన సంఘం నాయకులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ ఎడవెల్లి దయాకర్ అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం వారి నివాసానికి తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు కలిసి దయాకర్ పార్థ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పాలకుర్తి డిటి దేవనాయక్,పాలకుర్తి మండల సంఘం అధ్యక్షులు చౌడారపు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి యాక య్య, కమ్మగాని రమేష్ గౌడ్, బోనగిరి నారాయణ, నాసం మధుసూదన్, గుగ్గిళ్ళ రామస్వామి, గాదరి ఆంజనేయులు, కొడిశాల బాబు, రాఘవులు, కుమార్, పార్వతి, హత్య రామ్ నాయక్, డీలర్లు పాల్గొన్నారు.

# అన్నదానంకు రూ.1,50,232 విరాళం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించనున్న అన్నదాన పథకానికి ఓ భక్తురాలు రూ.1,50,232 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ముత్తారం గ్రామానికి చెందిన కల్వల సోమి రెడ్డి మంజు దంపతుల కుమార్తె



ఎన్ఆర్ఐ కల్వల సాహితీ రెడ్డి ఈ పథకానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాములు, రమేష్ పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341